రాగముక్త

శ్రీ వై. వి. రమణమూర్తి

1

రవణ తండ్రీ అక్కా మద్రాసుకు పరుగెత్తుకు వచ్చి ఏదో ముంచుకుపోయినట్లు రవణని ఇంటికి తీసుకుపోతున్నారు. ఏడాదినుంచి కర్ణాకర్ణిగా రవణ జీవితాన్ని గురించి విన్నా పుట్టని తొందర నేడే కల్గింది ఎందుచేతనో. పెట్టెలో ఇంకెవ్వరూ లేరు. మొహం చిన్నబుచ్చుకుని ఒక మూలగా కూర్చున్న రవణకి ఎదురుగా వచ్చి కూర్చుని తండ్రి అన్నాడు, తగ్గు స్థాయిలో. "నీకేం పొయ్యేకాలం వచ్చిందే? మద్రాసులో నువ్వేదో చదువు వెలగబెడుతున్నా వనుకున్నాను! ఆ వెధవతో కాపరం కూడానూ! సిగ్గులేదుటె నీకు?"

రవణ మాట్లాడలేదు. అలాగే ఆలోచిస్తో కూర్చుంది నిర్లక్ష్యంగా, వీళ్ళంటే ఖాతరులేనట్లు. అదే రవణ వ్యక్తిత్వం... ఆమె మాట్లాడితే తండ్రి భయపడతాడు అనిపిస్తుంది, ఆమెను చూస్తే.

"నేనూ మీ బావా ఇంతడబ్బూ ఖర్చుపెట్టి నిన్ను మద్రాసు పంపింది ఈ తెలివైన పని చెయ్యడానికేనుటే?" అంది అక్కగారు.

రవణ ఛర్రుమంది "నువ్వేం దెబ్బలాడక్కర్లేదు. నీలెఖ్ఖ నాకేంలేదు. నాయిష్టం.. నువ్వు నన్ను ఆక్షేపించాలిట! నీ పెళ్ళి సంగతి తెలిసినవాళ్ళూ ఉన్నారు, బావని ఎలా పెళ్ళాడిందీ." అనేసి ముఖం తిప్పుకుని ఆలోచనలో పడింది.

"అలాగేం పాపం! నేను నిక్షేపంలా పెళ్ళి చేసుకున్నాను కాని నీలా నెల తప్పలేదుగా ముందే?"

"నువ్వేం చెప్పక్కర్లేదు నాకు" అని చిరాకు పడింది రవణ.

"అదికాదే, అమ్మాయి. నీకేమన్నా మెదడింట్లో ఉందా? నీ గతేమన్నా ఆలోచించుకున్నావు?"

"మరి నన్నెందుకు తీసుకుపోతున్నారు రాజుకి చెప్పకుండా? నాగతి ఏం బాగు చేద్దామని?"

"దీనిరాత ఇంతే నాన్నా. ఇంత చదువూ చదివి ఆడది తన మానం విలువ తెలుసుకోలేకపోతే దాని ఖర్మ."

"ఆ నువ్వు తెల్సుకున్నావుగా నీ విలువ—"

ఆ తర్వాత ఎవరూ ఆమెని పల్కరించలేదు. ఆమెను అదమాయించే ధైర్యం వారెవరికీ ఉన్నట్టులేదు - బెజవాడ స్టేషను వస్తోంది. వెంకటేశ్వర్లు కన్పిస్తాడేమో అని అక్కా నాన్నా విరగబడి చూస్తున్నారు. రైలు ఆగింది. చూసిచూసి రాలేదంటే రాలేదనుకుని ఆశాభంగం చెందారు. రవణ మాత్రం నిరాశగా కూర్చుంది. వాళ్ళ ఆత్రుత చూస్తే వెనక జరిగిన సంగతి ఒకటి జ్ఞాపకం వచ్చింది ఆమెకి. ఒకసారి సెలవులకి తను ఇంటికి బయలుదేరింది. ఆరాత్రే విపరీతంగా వర్షాలువచ్చి వొంగోలువద్ద రైలుపట్టాలు నీటిలో మునిగిపోయాయి. కొంతదూరం మోకాలు లోతు నీటిలో నడిచి మరో రైలు ఎక్కి బెజవాడ చేరేసరికి మూడోనాడు మధ్యాహ్నం మూడు గంటలయింది. తన పెట్టెలో అంతా తన స్నేహితురాళ్ళే - వెంకటేశ్వర్లుకి టెలిగ్రాం ఇస్తే క్యారేజితో అన్నం స్టేషన్కి తెచ్చాడు - అతనితో ఆమె పరిచయం అంతా జ్ఞప్తికి తెచ్చుకుంటూంది రవణ. తను ఇంటర్ చదివే ఆ రోజులు; అక్కయ్య పెళ్ళి - తన సెలవుల్లో తను అక్కా బావా దగ్గిరికి వైజాగ్ వెళ్ళడం; బావ చుట్టం వెంకటేశ్వర్లు కూడా నాల్గురోజులుండామని అక్కడికి రావడం; కులాసాగా ఇద్దరూ గడిపిన ఆరోజులు ఈ స్మృతులన్నీ రవణను కలవరపెట్టసాగేయి. చీరచెంగుతో కళ్ళు తుడుచుకోడం ఎవరూ గమనించలేదు. గమనించినా కేకలేసినందుకు ఏడుస్తోందనుకుందురేమో. ఇప్పుడు వెంకటేశ్వర్లు స్టేషన్కి ఎలా వస్తాడు - ఎక్కడో వుంటాడు. నిక్షేపంలా ఒడిదుడుకులు లేని బ్రతుకు—ఇద్దరు పిల్లలు.

క్రమంగా రైలు స్టేషన్లు దాటుకుని వాళ్ళవూరు చేరింది. అక్కా నాన్నా ఇక ఆ ప్రస్తావన తేవడంలేదు. వాళ్ళు రవణతో వాదించే బదులు, ఆమెను ఉద్ధరించే యోచన చేస్తున్నారు.

"అదెప్పుడూ అంతే. చిన్నప్పటినుంచీ మొవాసు గొడ్డు - నాతో పోట్లాటే" అంది అక్క.

"దానికేంగాని, రెండో నెల వచ్చిందంటూంది. దీనిగతి ఏమిటి? తలెత్తుకో గలమా?"

"మీరంతా ఇంత కంగారుపడతారేం? నేను రాజుని తప్ప మరొకర్ని పెళ్లాడను" అనేసింది రవణ.

"నీ దవడ ఇష్టం ఎవరడిగేరు? నిన్ను పెళ్ళాడ్డానికి ఎవరు కూచున్నారు సిద్ధంగా" అని అరిచాడు నాన్న.

ఆ తర్వాత ఆయన బుర్రలోకి తటిల్లత వంటి ఆలోచన వచ్చింది. "పోనీ. అమ్మాయి. అతనూ మనశాఖవాడేట. అతనే పెళ్లాడితే బావుణ్ను - ఏదో వెంటనే చెయ్యాలి" అన్నాడు పెద్దకూతురితో.

"ఈమాత్రం తెలివిలేకే మరి నన్నిడ్చుకొచ్చారు" అంది రవణ.

అక్క స్పష్టంగా చెప్పేసింది, తనా పెళ్లికి వ్యతిరేకం అని. అందుకు రవణకి ఆమె అంటె వొళ్ళు మహా[illegible]వుంది. తను సర్వస్వం అర్పించి [illegible] పురుషుడితో పెళ్ళికి ఈవిడ వ్యతిరేకంట! రాజుకి ఇదివరకే పెళ్ళయి ఉండడంవల్ల, ఆ భార్యజీవితం తమవంటి చదువుకున్న స్త్రీలే చెరపడానికి తలపడరాదట! చట్టప్రకారం కూడా అది నేరంట!... "మరి దారి?" అని నాన్న అడిగితే అక్క సమాధానం చెప్పలేదు.

రాజు లేనప్పుడు చూసి వీళ్ళు తనని లాక్కొచ్చారు. లొడితెడు బుర్రా వీళ్లూ. మళ్ళీ అతనివద్దకే పోవాలంటున్నాడు నాన్న. రాజుని తను ఎరుగును. అతనెప్పుడూ తనను కలలోకూడా మోసం చెయ్యడు. ఆవేళ హైకోర్టు బీచ్లో ఇద్దరూ కూర్చుండగా ఎంత ఆవేశంతో అతను ప్రమాణం చేశాడో, అతని మాటల్లో ఎంత ప్రేమా, నిజాయితీ ఉన్నాయో తనకి తెలుసును. తనకి పెళ్ళయిందనీ, కాని పెళ్ళినాడు తప్ప భార్య మొహమేనా తర్వాత చూడలేదనీ; అది ఇష్టంలేని పెళ్లి అనీ, ఆమెపై మనసు పోవడంలేదనీ ఆవేళ చెప్పాడు. మనిషి అంత లావణ్యవతి కాదుట కాని బాగానే వుంటుందన్నాడు. ఆమాటలు విని తను వెక్కి వెక్కి ఏడ్చింది.

రాజు సత్యవతిమీద చెయ్యిచేసుకోబోతుండగా రవణ వెళ్లింది. భయపడిన వాడిలా పోయాడు.

అతన్ని తన తలను వొళ్లోకి తీసుకుని ఎంతగా ఓదార్చేదు!

"అదికాదు రవణా — నన్ను గురించిన సంగతులన్నీ నీకు తెలపరిస్తే నీతో మరి సాయం తీసుకోవటానికి, అలా చేస్తే అది మోసం అవుతుందని..."

సజల నేత్రాలతో తను "అసలేమిటి రాజూ" అని అదోలా చూసింది.

అతను ఏదో నిరాశగా మాట్లాడ్డం ప్రారంభించాడు.

"అవును రవణా. పడవల్సిన కష్టాలు అన్నీ పడి, ఒకర్ని గురించి ఒకరు తెల్సుకో వలసిందంతా తెల్సుకున్నాక భార్యా భర్తృ సంబంధం ఏర్పరచుకోవడం మంచిది. చూడు, ఇంకా వుంది నన్ను గురించి... మనం కల్సిఉన్నామని తెలిస్తే నన్ను నా భార్య తరఫు వాళ్ళూ నావాళ్ళూ ఎన్ని విధాల వేటాడాలో, సామాజికంగా ఆర్థికంగా ఎన్నివిధాల అణగద్రొక్కాలో అన్ని విధాలా ప్రయత్నిస్తారు. ఆపోరులో నేను ఓడిపోవచ్చు. నీకూ నాకూ పొట్టకి కావల్సిన ధనం కూడా నేను ఆర్జించలేక పోవచ్చు. నాతో మంచిమంచి కార్లలోనూ, చీరలతోనూ తిరిగి, బంగాళాలలో నివసించగలనని ఆశలు గన్న నువ్వు - ఎలక కన్నంలాంటి ఇంట్లో ఉంటూ, బంధువుల నోటికి తట్టుకోలేక కంపించిపోతూ ఉండే మన జీవితాన్ని గురించి ఏమనుకుంటావు?'

ఆ మాటలకి రవణ మరీ బిగ్గరగా ఏడ్చింది. 'ఇకేనా రాజూ నీ ప్రేమ. ఇన్నాళ్లకేనా తెల్సుకున్నది? ఇంతవరకూ నాకా సంగతి తెలియలేదు అని బాధపడితే, నిన్నెందుకు ప్రేమించానని విచారించి మనసు మార్చు కుంటాననా అర్థం తీశావు?' ఆమెకి దుఃఖం ఆగలేదు.

అప్పటివరకూ డబ్బుపంపుతున్న అతని తండ్రీ, తన అక్కా ఇద్దరూ మానేస్తారేమో సంగతి తెలిస్తే-ఈ సంగతి తన కిప్పుడు తెలిసినందువల్ల తనేం లాభం పొందాలని? మనకు అన్యాయం కాక-ఆ భార్య రేపు వచ్చి తనస్థానం తన కిమ్మని అడిగితే తనె క్కడ వుంటుందని?

'ఏమిటో నువ్వలా అంటావు కాని రాజూ, ప్రస్తుతం నా అందం, గ్లామర్ చూసి ప్రేమించావేమో - నాళ్లేళ్లు పోయాక - నావల్ల అందరికీ దూరమై సామాజికంగా ఎంతో ఉన్నత స్థాయిలో ఉండవలసిన నువ్వు తక్కువగా బతుకుతూ, పిల్లలు పుడితే అసహ్యంగా తయారైన నన్ను చూసి ఏమనుకుంటావో నేనూ. చెప్పేదా?' అంది దీనంగా.

'నే అదంతా మరచిపో రవణా. ఎంత ప్రేమ శాశ్వతమైనది. సరేనా' అన్నాడు. అప్పటినుంచి ఇప్పటివరకూ అలాగే ఉన్నారు - ఇంటవద్దనుంచి డబ్బు ఆగి పోయింది. తనకి (రవణకి) వచ్చే డబ్బు తోనే ఇద్దరూ గడుపుకుంటున్నారు. రోజులు నిరుత్సాహంగా గడిచాయి. ప్రేమ అంటే అంతేనేమో!

రాజు ప్రాణస్నేహితుడు నారాయణ కూడా ఆర్థిక సహాయం చేస్తున్నారు. కొత్తలో అతన్ని చూసి తను భయపడేది. అతని గర్వమూ అని పంకచెశ్వగానీ తననీ గురించి ఏవిధమైన వాక్యం అతనినోటంట రాలేదు. అతని కొన్ని దణ్ణాలన్నా పెడు తుంది తను. కాని అతని కళ్లలోకి సూటిగా చూడలేకపోతుంది తను. ఇంతలోకే ఈ కడుపు. తనేం భయపడ్డం లేదు కాని వీళ్ళంతా తనని గాభరా ఎత్తిస్తున్నారు. నాన్న రాజుకే యిచ్చి పెళ్ళిచెయ్యాలని నిశ్చయించాక; రాజు తనను కాదనడు. అయినప్పుడు భయం ఎందుకు? కాని అక్క-

★ రా ిం పె త్ర ★

మాత్రం ఈ పెళ్లికి పూర్తి వ్యతిరేకం

రాత్రి అక్క తనని భయపెట్టింది. 'ఏం పెళ్ళి - పెళ్ళని ఎగురుతారు - పెళ్ళాం ఉండగా ఇంకో పెళ్లాం అసలు 'లా' ప్రకారం భార్యకాదని తెలియదా? ముందు ముందు నీపిల్లల స్టేటస్ ఏమి అంది 'మీయిష్టం ఆపైన' అని కూడా అంది.

* * *

తను ముందు మద్రాసు వెళ్ళి అన్ని ఏర్పాట్లూ చేసి ఉత్తరం రాస్తాననీ, పెళ్ళి మద్రాసులాంటి ఊళ్లో అయింద ని పిస్తేనే గొడవ పడిపోకుండా వుంటామనీ చెప్పి రవణ తండ్రి మద్రాసు వెళ్ళాడు, పది రోజులైనా ఉత్తరంలేదు. రవణ గాభరా పడ్డం ప్రారంభించింది రాజు ఇన్ని రోజులు ఉత్తరం రాయకుండా ఉండ గలిగేడంటే, ఆమెకి చాలా భయం కలిగింది అతని మనస్సులో ఏమేమి ఆలోచనలు రేకెత్తుతున్నాయో! నాన్న వెళ్లి 10 రోజులైనా ఉత్తరం రాయక పోవడం చూసి మరీ హడలుగావుంది ఈ పరిస్థితిలో ఒక ఉత్తరం వచ్చింది. అది అమాంతం పోస్టు బంట్రోతు చేతులోంచి ఊళ్ళాక్కున్నట్టే తీసుకుంది కవరు మీద రాజు దస్తూరీ ఆనవాలు కట్టింది కాని తీరా చింపి చూస్తే అందులో ఒక్క తెల్లికాగితం తప్ప ఏం లేదు. రవణ తలమీద అశనిపాతమైంది ఆపుకోలేనంత దుఃఖంవచ్చింది. తనమీద రాజుకి కోపంవచ్చి ఉంటుంది అలావెళ్లిపోయినందుకతని మనస్సు విరిగిపోయివుంటుంది. ఉత్తరం గుండెల కద్దుకుని తన దురదృష్టానికి గుండె లవిసిపోయేలా ఏడ్చింది రాజుకే కోపంవస్తే తను బతకగలదా!

ఏడ్చి ఏడ్చి నిద్రించిన రవణ బావ పిలుపుకి తుళ్ళిపడి లేచింది 'మీ నాన్న వెంటనే మద్రాసురమ్మని టెలిగ్రాం ఇచ్చారు అక్కా నువ్వూవెళ్లండి' అన్నాడుబావ

2

మర్నాడే బయలుదేరి మద్రాసువెళ్లింది. రాజుకూడా స్టేషన్కి వచ్చాడు. కాని వాళ్ళందరి మధ్య వాతావరణం ఏమిటోలా వుంది అంతా ముభావంగానే వున్నారు రవణ అతన్ని చూసి కళ్ళనీళ్లు తెచ్చుకుని మాట్లాడకుండా ఊరుకుంది అతనేనా 'ఛా ఎందుకేమిటి' అన్నాడే కాని ఊరడించడానికి వీలు చిక్కలేదు. ఆతర్వాత రాజే చెప్పాడు, ఫలానరోజు మన పెళ్ళి' అని

'మీనాన్న నామీద ప్రేమ కొద్దీ కాదులే ఈ పెళ్ళికి అంగీకరిస్తే'అన్నాడు నవ్వుతూ.

'ఏందుకో అందుకు మనిద్దరం ఒకటవాలి. అంతేగా కావల్సింది'అంది రవణ.

ఆ తెల్లకాగితం సంగతే మనసులో మెదుల్తూ ఆమె అతనితో మాట్లాడేటప్పుడల్లా అదోలా అయిపోతోంది. అందరూ ఉండడంవల్ల అతనికీ తనతో మాట్లాడ్డాని కవకాశం చిక్కడంలేదు రవణకి చాలా కించగానే వుంది ఈపెళ్ళి అతని కిష్టం లేదేమో అని దీనికి తోడు తన అక్క చెప్పిన సంగతీ అబద్దంకాదు ఏం పెళ్ళి? తనగతిని గురించి ఆలోచించుకుంటే రవణకి మతిపోతోంది ఈ గర్భం నిలవకుండా వుంటే ఎంతబావుణ్ణు! తన భవిష్యత్తు ఎలా ఉండబోతోందో? అసలిదంతా నాన్నా అక్కా చేసినతప్పు తనని మద్రాసు చదువుకి పంపకుండావుంటే ఎంతబావుండేది రాజంటే తనకి ప్రాణమే అయినా ఏమిటో భయంగావుంది ఎవరితోనన్నా చెపితే, మొదట ఎరగవా ఎంత నంగనాచితనం, అంటారు! వెంకటేశ్వర్లుకీ ఉండేది తనను పెళ్ళాడాలని. కాని తనదే అభ్యంతరం అంతా! అతన్నే పెళ్ళాడితే జీవితం ఇంకా బావుండేదికాబోలు! రేపు తన పెళ్లికి నారాయణ ఒకసాక్షి ఇతనొక కర్మసాక్షిలా వున్నాడు తనపాలిట! తన జీవితం అంతా ఇతనికి తెల్సు! ఇతను రాజుకి ప్రాణస్నేహితుడు.

ఒకనాడు నారాయణవచ్చాడు. రవణ ఒక్కర్తే వుంది ఇంట్లో తన దీనస్థితిని గురించి ఆలోచిస్తూ కన్నీళ్ళు తెచ్చుకుంటూంది అతన్ని చూస్తే ఏదో అడగాలని పించి "మీతో మాట్లాడాలి"అంది. అతను ఆగాడు. 'రాజు ఉద్దేశాలు మీకు తెలుస్తాయి మాపెళ్లినిగురించి అతని ఉద్దేశం?'

'కోరిన కోర్కె సవ్యంగా అందరియిష్టంతోటి తీరుతున్నందుకు కొండెక్కినంత సంతోషిస్తున్నాడు' రవణకి మళ్ళీ దుఃఖంవచ్చింది

'అబద్ధం ఈపెళ్ళి అంత సింపుల్ అనుకోడంలేదు రాజు అసలు అంతా కలిసి నన్ను పాడుచేశారు మానాన్న అక్కా చదువంటూ పెట్టీ-ఆతర్వాత మీరూ-నన్ను గురించి మీకు తెల్సినదంతా ర ౽ చెప్పేస్తే నాకే బాధలేకుండా పోనుగా?' అనేసింది ఏడుస్తూ.

'చూడండి ఎందుకూ బాధపడతారు? రాజు మిమ్మల్ని ప్రాణసమానంగా చూస్తాడు. అతనికీ మీకూ నమ్మకంఉన్న ఈ పెళ్లిని గురించి ఇన్ని సందేహాలుపడి మనసెందుకు పాడు చేసుకుంటారు? ఏమిటీ సెల్ఫ్‌పిటీ? నన్నడిగితే, మీరెంతో సంతోషంగా ఉండాలి రాజెంతో ఉత్సాహంగా ఉన్నాడు. జీవితం అంటే అంత నిరాశతో అడుగుపెట్టవలసిన అవసరం మీకెంతమాత్రం లేదు'

రవణ తనలోనే సిగ్గుపడింది ఆవేశంలో అనేసింది. తన రహస్యాలన్నీ తెలుసున్నవాడు కనక సరిపోయింది. పైవాళ్లు ఏమనుకుంటారు! రవణ లోపలికి వెళ్లి పోయింది.

రాత్రి రాజు అడిగాడు 'ఒక్క ఉత్తరమైనా రాశావుకాదు మీవూరు వెళ్లి నన్ను మరిచిపోయినట్లుంది' అని 'నీ తెల్ల కాగితం జాబుకి సమాధానమేమిటి?" అంది రవణ.

అతనూ ఆశ్చర్యపోయాడు. పొరపాటున తెల్లకాగితం కవర్లో పెట్టేశాడు! ఉత్తరం ఇంట్లోనే ఉండి ఉంటుంది 'పోనీలే ఇక్కడే చదువుకో' అన్నాడు. ఇద్దరూ నవ్వుకున్నారు

'అబ్బ వచ్చి ఎన్నాళ్లకి నవ్వేవు! దిగులుగావున్నావు - నన్ను పెళ్ళాడ్డం ఇష్టం లేకా?' అన్నాడు నవ్వి

'ఊఁ మరే-లేదు ఇలాంటి ఉత్తరాలు రాసి ప్రేమచూపిస్తోంటేను!' అంది వెటకారంగా.

3

"అమ్మయ్య ఇద్దరం ఒకటయ్యాం. మనల్ని ఇక ఎవరూ విడతియ్యలేరు కదూ రాజూ?" అన్నది పెళ్ళినాటిరాత్రి రాజుని ప్రేమావేశంతో బుజాలు పట్టుకు ఊపుతూ రవణ

"ఇంతవరకూ అపనమ్మకమే నన్నమాట" అన్నాడతను నవ్వుతూ

ఆ ప్రశ్నలో తన భావం ఏదో, ఈ నిశ్శబ్దతలో ఆలోచించుకుంటే, రవణకి స్పష్టంగా తోస్తోంది ఆమాట రాజుమీద ప్రేమలో విశ్వాసం లేక అన్నదనడంకంటె, తన స్థితికి సెక్యూరిటీ, జీవితానికొక స్థిరత్వం ఏర్పడిందనే సంతృప్తి వెలిబుచ్చిందనాలి. అతని ప్రేమలో ఆమె కెప్పుడూ నమ్మకమే. ఈమధ్య ఊహాసౌధాలకంటె జీవితంలో స్థిరత్వంకోసం తను పాకులాడుతోంది - సమాజం, ప్రపంచం అంతా తో తనకి వ్యతిరేకం అని తెల్సు అందరికీ న

శకంగా నడిచే తన బ్రతుకులో ఒక అండ కోసం తపించడం సహజమే ఈ బాహ్య శత్రువులేకాక తనకి తన చేతలే ఎక్కువ అపకారం చేస్తాయని అనుభవంవల్ల ఆమెకి తెలుసు - వెంకటేశ్వర్లు విషయంలో అలాగే అయింది!

ఇవేళ వెంకటేశ్వర్లు వద్దనుంచి తనె వ్వడూ ఆశించని ఉత్తరం వచ్చింది వెంకటేశ్వర్లు సంగతి తన అంతరాంతరాలలో కూడా జ్ఞాపకం లేదనుకున్నా, అతని విషయంలో కల్గిన అనుభవ ఫలితంగానే పెళ్ళినాటి రాత్రి - రాజుతో ఎలా సంతృప్తి

సౌందర్యమునకు ఆధారము మీ చర్మము

MBS. 9-352 TL

ఇరాస్మిక్ కంపెని లిమిటెడ్, లండన్‌వారి తరఫున ఇండియాలో తయారుచేయబడినది

★ రాగముక్త ★

వెళ్ళబుచ్చిందో ఆలోచిస్తే ఆశ్చర్యం కల్గిందామెకి. "వెంకటేశ్వర్లుని నేను పెళ్ళాడనందువల్లనే మళ్ళీ ఈ జీవిత ప్రవాహంలో కొంతదూరం కొట్టుకుపోయాక కానీ ఈ అలంబనం దొరకలేదు. మళ్ళీ రెండవసారి పొరపాటు చెయ్యలేదు" అనుకుంది. కాని ఇవేళ వెంకటేశ్వర్లు ఉత్తరంచూస్తే అసంతృప్తి ఒక ఎండమావి అనిపించింది. ఇదివరకు కంటె తన బతుకులోనూ, తన కడుపులోని పసిపాప స్థితిలోనూ ఏంమార్పు తెచ్చిందీ పెళ్ళి "—మీరు మిక్కిలి ఇతని ఉత్తరంలో అన్నట్లు, ఇది రాజు సంతృప్తికీ వెంకటేశ్వర్లు ఆత్మ తృప్తికీ తప్ప ఉపయోగం లేదేమో !!

ఈ మనోవేదనలో ఆమె కుదురుగా కూర్చోలేక లేచి అటూ ఇటూ తిరగడం మొదలు పెట్టింది. ఆ ఉత్తరం మళ్ళీమళ్ళీ చదివింది. అతను తన కెప్పుడూ ఒక్క ఉత్తరమైనా రాయలేదు. ఈఉత్తరమైనా చిన్నది.

"రవణా,

నువ్వు రాజుని వివాహమాడతావని నిశ్చయం అయిందని తెల్సి చాలా సంతోషించాను. ఎప్పుడో తెలియలేదుగాని ఈపాటికి జరిగేవుంటుందని తెల్సింది. నేనతన్ని ఎరుగుదును. మీకు నా శుభాకాంక్షలు. అత్యంత సౌఖ్యవంతము, ఆనందమయమూ అయిన దాంపత్య జీవితం, అభ్యుదయం మీకు సమకూడవలెనని నాకోరిక.

మూడేళ్ళ కిందట మనం ఆఖరుసారిగా మాట్లాడుకున్నప్పుడు కూడా నేను నా జీవితంలో కల్గిన మార్పుల్ని వివరించి నీకు చెప్పడానికి ప్రయత్నించలేదు. నువ్వు అవకాశం ఇవ్వలేదు - ఇది నా మనసులో ఒక శల్యంలా ఉంది. ఇప్పుడు నా మనసు లోంచి ఒక పెద్ద ఆరాటం తొలగిపోయింది. మీకు శుభం కల్గుగాక.

ఎప్పుడేనా క్షేమం రాస్తూండు.

ఇట్లు
వెంకటేశ్వర్లు.

ఎంత చిన్న ఉత్తరం ! అయినా దానితో పాటు ఎన్ని జ్ఞాపకాలను మోసుకువచ్చింది! ముక్కలు ముక్కలుగా చింపింది ఆ వుత్తరాన్ని ...గడచిన జీవితం కళ్ళముందు కట్టి, కళ్లవెంట నీళ్లు వచ్చేస్తున్నాయి.

తను రాజుతో ఇప్పుడిప్పుడే అన్న మాటలు జ్ఞాపకం వచ్చాయి. రాజు అడిగితే తను ఆశ్చర్యం వెలిబుచ్చింది.

"నాకూ వెంకటేశ్వర్లుకీ పెళ్ళిమాటలా ! ఎవరూ అనుకోలేదే—నన్ను పెళ్లాడాలని అతని కుండేదేమోకాని నాకుమటుకు లేదు. ఎవరుచెప్పారీ సంగతి ?"

"నారాయణ అని మా కిద్దరికీ స్నేహితుడే. అతన్నెరుగుదువా ? నిన్ను చూశానన్నాడు."

"ఛా ! వాడెవడో నాకు తెలియ దసలు. వాడి మొహం కొదుగదా పేరైనా ఎరగను"

ఈ నారాయణనే మొన్న అతనికి తెల్సిందంతా రాజుకి చెప్పలేదని మొన్న తిట్టిందితను !!

వెంకటేశ్వర్లు తనమీద కసితీర్చుకుందుకి ఈ ఉత్తరం రాశాడు ఇంతకంటె బల్లెంపెట్టి పొడిచినా హాయిగా వుండేది. తను ఇందాకటినుంచీ ఆలోచిస్తున్నట్లు, తన పెళ్ళి ఇతని తృప్తికోసం ఉపయోగించిందంతే - "నేను రాజుని పెళ్ళాడుతున్నానని విని- అమ్మయ్య; నా నైతికబాధ్యత తప్పింది. ఆమె హృదయమే అన్యాసక్తమైనప్పుడు - నేనేదో నేరం చేశానని ఏడవడం ఎందుకు" అనుకున్నాడన్నమాట !

ఇంతకీ వెంకటేశ్వరు ఏంచేశాడు పాపం! తను ఇందాకనే అనుకున్నదిగా, తనదే పొరపాటని. తను ఊఁ అంటే ప్రపంచాన్నీ తల్లిదండ్రుల్నీ ఎదిరించి పెళ్ళాడతానన్నాడు - తన బతుకిలా నడవాల్సి ఉంటే తనెలా ఊఁ అనగలదు? ఆపైన, తన కప్పటికింకా ధైర్యంలేదు. అక్క అంటే విపరీతమైన భయం. మద్రాసువచ్చి నవనాగరికంగా తయారై ఎవర్నైనా ఎదిరించగలనని భరవసా వచ్చాకే రాజుని పెళ్ళి చేసుకుందుకు నిశ్చయించుకుంది. అప్పుడు తనెంత కష్టంగా వుండేదో ! తన ఇంటర్ పరీక్ష తప్పిపోవడం ఒక కథ - కెమిస్ట్రీ ప్రాక్టికల్ పరీక్ష చేస్తోంటే ఏసిడ్ తన చీరమీద ఒలికిపోయింది. అంచేత పరీక్షపోయింది ! కొద్ది రోజులుముందే అక్క పెళ్లి, అందులో పరిచయం అయిన వెంకటేశ్వర్లు తనకి పుస్తకాలు తెచ్చిపెట్టాడు మళ్ళీ పరీక్షకి, తనవిపోతే. అవి ఈ నారాయణవేట !!

రాజుతో పరిచయం చాలా విచిత్రంగా జరిగింది. కాలేజి నాటక సంఘ కార్యదర్శి పదవికి అమ్మాయిలంతా కలిసి తనచేత రాజుతో పోటీ చేయించారు. ఆడవాళ్లంటే వుండే ఆకర్షణ శక్తివల్ల వోట్లన్నీ తనకే పడ్డాయి - నెగ్గింది. కాని అతను అభినందించడానికి వచ్చినప్పుడే తనకి ఒళ్లు విడిపోయినట్లయింది. "మీరే దీనికి తగినవారు" అన్నాడు. ఆడవాళ్ళలోనే ఆ బలహీనత ఉంది. ఆనాటికి తనలో వాంఛలు పూర్తిగా మేల్కొన్నాయి. వెంకటేశ్వర్లుతో ప్రథమ పరిచయమైననాడు తనలో ప్రవృత్తులన్నీ నిద్రితమైఉన్నాయి. ఆనాడు తను నిర్వచించలేని, తనకే సరిగా తెలియని ఆనందమూ రాజుతో పరిచయం అయిననాడు విద్యుచ్ఛక్తివంటి "త్రిల్" అనుభవించింది. నిజానికి ఈ విధంగా, ఒక వేశ్యవలె, ప్రియులలో తారతమ్యాలెంచుకోడానికి రవణ చాలా వ్యథపడుతోంది. కాని మనసుకి రాక మానడం లేదు.

అక్క, బావ అప్పటికింకా చదువుతున్నారు. వాళ్ళదగ్గిర పదిరోజులుండి వద్దామని విశాఖపట్నం వెళ్లింది రవణ. వెంకటేశ్వర్లూ వచ్చాడు. అతనెంతో భయం భయంగా సిగ్గుపడుతూ ఉండేవాడు. రాజులాగే అందంగా ఉంటాడు. అతనంటే రవణకి ఏదో అభిమానం కల్గింది. అస్తమానూ తనే కలగచేసుకుని సరదాగా కబుర్లు చెప్పేది. ఒకనాడు తనూ అతనూ బీచికి వెళ్ళి చీకటిపడిపోయాక తిరిగి వస్తున్నారు. ఎదురుగా వస్తున్న మిలటరీవాళ్ళిద్దర్ని చూసి రవణ చాలా భయపడిపోయింది. వాళ్ళగురించి విన్న కథలన్నీ జ్ఞాపకంవచ్చి కెవ్వున కేకవేసి పక్కనున్న వెంకటేశ్వర్లుని పట్టుకుంది గట్టిగా. అతనూ నిర్ఘాంతపోయి ఆమెను దగ్గరకి తీసుకున్నాడు. ఇంతా చేస్తే ఆ మిలటరీవాళ్ళు వాళ్ళదారిన పోతేపోయారు !! కాని రవణ సిగ్గుపడింది. తమ యిద్దరిమధ్యనూ ఉండే- అస్పష్టమైన ఆ తెరను ఆవిధంగా ఆ సంఘటన తొలగించింది. ఆ తర్వాత చనవుగా వుండేవారు. పెద్దవాళ్ళిద్దరూ కాలేజీకి పోయేవారు. ఇద్దరూ ఒకేసారి అన్నం తినడం ప్రారంభించి, ఒకే కంచంలో తినడంవరకూ వచ్చింది. అది కూడా వరణే ప్రారంభించింది.

ఆ పదిరోజులు చాలా హాయిగా గడిచాయి. అతను వెళ్ళిపోయేనాడు తనూ బెజవాడదాకా వెళ్ళవలసిందే కనక అక్కను వొప్పించి తనూ ప్రయాణమైంది. విడిపోతూ అతని చెయ్యి గట్టిగా నొక్కుతూ 'పెళ్లి చేసుకుంటావుకదూ. ఉత్తరాలు రాస్తుంటావుకదూ' అంది రవణ. 'ఓ తప్పకుండా' అన్నాడతను.

కాని అతనెప్పుడూ ఉత్తరం రాయలేదు, ఇవేల్టి ఉత్తరం తప్ప. తను కూడా తర్వాత రాయవద్దంది నాన్న చేతుల్లో పడుతుందనిని. అతనికి ఉత్తరం రాయాలంటే తనెన్ని తంటాలు పడేది, ఏ స్నేహితురాలి ఇంట్లోనో కూర్చుని రాసి పోస్టుచేసేది. ఈ సంగతి క్రమంగా అక్కకీ నాన్నకీ ఎలాగో

తెల్సినదానే తన అనుమానం. లేకపోతే వాళ్ళు తనని అంత అంతకు పెట్టరు. ఆతర్వాత మూడు నెలలకి రవణ ఊరు వచ్చాడు వెంకటేశ్వర్లు. బంధుకోటివారు కనకస్వేచ్ఛగా తిరిగేరు. సినీమాలకి వెళ్ళారు. తమ పెళ్ళిని గురించి తీయనితలపుల్లో మునిగిపోయారు - కాని ఈ సమావేశంలో ఒకటి తేటపడింది. తనవాళ్ళు పెళ్ళినిగురించి తొందర చేస్తున్నారనీ, రవణ ఒప్పుకుంటే వేగం పెళ్ళి చేసేసుకుందామనీ వెంకటేశ్వర్లు అంటాడు. తన కిష్టంలేదది. తనకి యం. బి. బి. యస్. చదవాలని ఉండేది. అదయిపోయాక చేసుకుందామనీ, ఈలోగానే బయట పడితే అక్క ఒప్పుకోదనీ చెప్పింది. అతను చాలా వాదించాడు. కాని ఆమె ఒప్పుకోలేదు. 'నీకసలు నన్ను పెళ్ళి చేసుకోవాలని లేదు. ఏదో కొత్తలో వైజాగ్‌లో అలా మోజు పడ్డావు' అని కూడా అన్నాడు—కాని తను లొంగలేదు.

మరి నాల్గు నెలల్లో అతని పెళ్ళి ఎవరితోనో నిశ్చయం అయిపోయింది. అయ్యాక అతను తనని మూడుసార్లు కల్సుకున్నాడు. ఒకసారి తన కాలేజికి వచ్చాడు లంచ్ అవర్‌లో. కాని తను 'ఆకలేస్తోందోయ్' అంటూ తప్పించుకు వెళ్ళింది. ఇంకోసారి అక్క ఇంటివద్దా అలాగే చేసింది. మూడో సారి అతనూ నారాయణా బావగారింటికి పనుండి వచ్చారు. మర్నాడు పని వుండి తనూ నాన్నా కూడా బెజవాడదాకా వాళ్ళు వెళ్ళిన రైల్లోనే ఎక్కారు. వెంకటేశ్వర్లు రవణతో ఒంటరిగా మాట్లాడాలని చేసిన ప్రయత్నాలు, రవణని తండ్రి ఒక్క క్షణం వదలకపోవడంవల్ల ఫలించలేదు. అప్పుడే నారాయణ నాన్నని సోదిలోకిదించి ప్లాటుఫారం చివరికి లాక్కుపోయాడు. అప్పుడే వెంకటేశ్వర్లు చెప్పాడు తమ రహస్య ప్రణయం అంతా ఇతనికి తెలుసని. తీరా ఏకాంతం వచ్చాక అతనేం చెప్పలేదు. పుణ్యకాలం కాస్తా ఏదో కబుర్లతో గడిచిపోయింది. అప్పుడు తన మనస్సు అయోమయస్థితిలో ఉంది. అతను చేసిన పనికి సంజాయిషీ అడగలేదా తను? కోపం రాలేదా తనకి? మరి అలా దూరంగా పోయిందేం అతనికి? పోనీ ప్రేమ నశించిందా? అదీ కాదే? అతని పెళ్ళి సంగతి తెల్సిననాడు తను అన్నం తినలేదు. కడుపులో శెంగ మొన్న మొన్నటిదాకా ఉండేది. ఇవేళ కూడా తన ముగ్ధప్రేమ జ్ఞాపకం వస్తే కడుపులో చెయ్యిపెట్టి కలచినట్లవుతుంది. అతను చాలా యోగ్యుడు. ఆ వేళ స్టేషన్‌కి వచ్చినప్పుడు కూడా అతన్ని వలపు ముప్పిరిగొన్న చూపులతోనే చూసింది తను. కాని అతను చలించలేదు! అతనలా బుద్ధిపూర్వంగా ఎండం అయిపోవడం ఇద్దరి మంచికీ వచ్చింది. కాని అతనికి జీవితంలో సౌఖ్యం అందింది. తను తప్పటడుగులు వేస్తోనే వుంది: ఇదంతా చేస్తే తనకి యం. బి. బి. యస్. లో సీటు రానేలేదు. యం. ఏ. చదవ్వల్సివచ్చింది!

తన ఈ ఆలోచనలో రాజు ఎప్పుడు వచ్చాడో సరిగా గమనించలేదు: ఉండి ఉండి 'ఏమిటంత దీర్ఘాలోచన చేస్తున్నావు రవణా?' అన్నాడు. ఏం చెప్తుంది తను! చెప్పే విషయాలా ఇవి? అపైన తన బ్రతుకులో ఎప్పుడో ముగిసిపోయిన ప్రకరణం గురించి చెప్పే దేమి ఉంది? జీవిత ప్రవాహంలో ఒడ్డున నడుస్తో కల్సుకున్న వారిని గురించి ఇప్పుడు తల్చుకోనే దేమిటి—మమతా వికారరహితంగా ఆ సంగతులు ఊరికే జ్ఞాపకం తెచ్చుకోడం తప్ప? రాజు పాపం తన సొంతగా ప్రేమించాడు! కాని ఇప్పుడు తన మనసులో వెంకటేశ్వర్లుని వలచి వలపించుకొన్ననాటి శాంతి లేదెందుకని?

'ఏం లేదు—ఎక్కడైనా ఉద్యోగం దొరికిందా రాజూ?'

'దొరికేటట్లుంది.'

'వెంకటేశ్వర్లు అభినందనలు పంపించాడు మన పెళ్ళికి.'

'ఏదీ ఉత్తరం?'

'అరె! చింపేశానే, పరధ్యాన్నంలో! ఏం లేదు. అభినందనలు అని.'

'ఎందుకు చింపేశావు' అన్నాడు అనుమానంగా.

4

మూడు నెలలు గడిచాయి. ఒక నెల టెంపొరరీ ఉద్యోగం రాజుకి దొరికి మళ్ళీ ఊడింది. అయిదో నెల రావడంమూలాన రవణ నీరసంగావుండి, దొరికినా ఉద్యోగం చేసేస్థితిలో లేదు. డబ్బుకి చాలాచిక్కులు పడుతున్నారు. నారాయణ ఆదుకోడంవల్ల ఆట్టే కష్టం అనిపించడం లేదుకాని లేకపోతే నానా అగచాట్లు పడేవారు. రవణ మొఖం పాలిపోయి, అందంఅంతా హరించిపోయింది. దానికితోడు యిరవై నాలుగు గంటలూ ఆలోచన. రాజూ నారాయణా ఆమెను ఎంత ఉత్సాహపరుద్దామని ప్రయత్నించినా ఆమెలో నిరాశ పోవడంలేదు.

ఒకనాడు రాజు మనసులో చాలా బాధపడి 'ఏం రవణా. నేను ఆదిలోనే చెప్పినట్లు నాతో విసుగెత్తిపోయిందా? అస్తమానూ అలా వుంటావు?' అన్నాడు.

రవణ సమాధానంగా హోరున ఏడ్చింది. రాజు నిలువునా నీరైపోయాడు.

ఒకనాడు ఒక ఉత్తరం వచ్చింది రాజుకి.

కేసరి రత్నత్రయము
లోధ్ర
గర్భాశయ రోగ నివారిణి
స్త్రీల వ్యాధులన్నింటికి, హిష్టిరియా. కీళ్ళనొప్పులు, నిద్రలేకపోవడం. అజీర్ణం. మలబద్ధకం, దగ్గు, ఉబ్బసం, తలనొప్పి, నడుంనొప్పి మున్నగువాటికి శ్రీరామరక్ష.
అమృత
రక్తాన్ని పరిశుభ్ర పరచగల
దివ్యౌషధం
పాండువ్యాధి, అజీర్తి మలబద్ధకం బ్రియస్-ఫాగ్. అశక్తత, జ్ఞాపకశక్తి విహీనత, మందబుద్ధి, చర్మరోగాలను ఇట్టే కుదురుస్తుంది.
అర్క
జ్వర రోగ నివారిణి
ఇన్‌ఫ్లూయెంజా. టైఫాయిడ్, మలేరియా మున్నగు అన్నిరకముల జ్వరములకు దివ్యౌషధం. స్ప్లీన్ లివర్ వ్యాధులకు కూడా శ్రీరామరక్ష.
కేటలాగు కొరకు వ్రాయండి.
కేసరి కుటీరం
లిమిటెడ్
రాయపేట : మద్రాసు-14.
ఒరిస్సా. నైజాము. ఆంధ్ర.
తమిళ జిల్లాలకు ఏజంట్లు
శ్రీ సీతారామ జనరల్ స్టోర్సు
బరంపురం. సికిందరాబాద్ బెజవాడ
మధుర

రవి గ్లిసరిన్ సోపు


రవి గ్లిసరిన్ సోపు అన్నికాలములలో వాడదగినది. శరీరమును మృదువుగాను, కాంతిగను ఉంచును. సోల్ ఏజంట్లు:-
ది న్యూ స్టార్ & కో. మద్రాసు 21.

★ రాగముక్త ★

ఆడవాళ్ళ దస్తూరీ చూసి రవణ కుతూహలం కొద్దీ ఆ కవరు చింపింది. అది రాజు భార్య రాసింది.

"మహారాజశ్రీ......గారి పాదములకు సత్యవతి నమస్కరించి వ్రాయునది.

మిమ్మల్ని నేను ఎప్పుడూ కల్లో లేదు. కాని ఎప్పుడో అప్పుడు కల్సుకుంటావనే ఆశతో ఆరోజుకోసం ఎదురుచూస్తున్నాను. నేనేం నేరం చెయ్యలేదు. మరి నాకు శిక్ష ఎందుకు వేస్తారు మీరు? మీకు మాత్రం తెలియదా? కాని ఈమధ్య మిమ్మల్ని గురించి మావాళ్లు ఏవో చాలా చాలా చెప్పారు. ఇక నన్ను మీరు తీసుకెళ్ళరనీ చెప్పారు. కాని నేనలా అనుకోడం లేదు. ఏ నేరం చెయ్యని నన్ను మీలాంటి మంచివారు ఈవిధంగా శిక్షించరనే నమ్ముతూ, మీ సన్నిధికి తీసుకు పొండని ప్రార్థిస్తున్నాను. మీ కే పరిస్థితుల్లో ఉన్నా మీతో గడపడానికి నేను సిద్ధం.

ఇట్లు, మీపాదదాసి సత్యవతి.

ఈ ఉత్తరం చదివి రవణ కుర్చీలో అలాగే కూలబడిపోయింది. అమాయికమైన ఆ ప్రార్థనా జీవితం అంటే తెలియని అజ్ఞత నమ్మకం చూసి రవణ హృదయాంతరాళం కంపించిపోయింది. అయితే దీని కంతకీ ఎవరు బాధ్యులు, అనే ప్రశ్న రవణ మనసుకి రాకమానడం లేదు. మానదు. ఆ ప్రశ్నకి సమాధానం ఎవరో ఒకరు చెప్పాలి. చెప్పి తీరాలి. తన మట్టుకు తనని అడిగితే ఏం చెప్తుంది? 'రాజుని ప్రేమించడం నాతప్పా?' అని ఎదురు ప్రశ్న వేస్తుంది. కాని ఆమె ఆత్మ ఒప్పుకోదు.' "తెలిశాక కూడా అతనికిఎందుకు దూరంగాపోలేదు." అంటుంది. దీనికి సమాధానం చెప్పాల్సిన వాడు రాజు.

ఇంతలోకే రాజు వచ్చాడు. 'నీ కెన్నిసార్లు చెప్పినా మానడంలేదు. నువ్వు ఉల్లాసంగా వుండాలి రవణా.'

రవణ ఈ ఉత్తరంచేతి కిచ్చింది. అతనది చదివి ఏం మాట్లాడలేదు.

డాక్టరు నీకేవో టానిక్సు ఇమ్మన్నాడు- ఇస్తాం అనుకో ఎలాగో తెచ్చి. కాని నువ్విలాగే వుంటే అవే మీ పని చెయ్యవు. అసలీ దిగులు ఏమిటో ఎందుకో అర్థం కాదు.' అన్నాడు.

'నాకేమిటో భయంవేస్తోంది రాజూ' అని దగ్గరగా జరిగింది రవణ.

'ఛా. నువ్వొక్కర్తవేకన్నావా? మొదటి కాన్పుకి ఊరికే అలా భయంగా వుంటుందంతే - చదువుకున్న ఆడవాళ్లకి కాన్పులంటే మరీ భయం - ఎందుకూ భయం?'

మర్నాడు ఏ మాలోచించుకున్నాడో రాజు సత్యవతిని తీసుకోస్తానని బయలుదేరి నాలుగో నాటికల్లా ఆమెతో తిరిగి వచ్చాడు. రవణ నిశ్చేష్టురాలైంది. సత్యవతి రవణ అంత అందంగా ఉండదు. కాని ఫర్వాలేదు, ఓమోస్తరుగా వుంటుంది. ఆమె కళ్లల్లో కన్యాత్వపు ముగ్ధరోచిస్సులు, శరీరంలో లావణ్యం ఇంకా పోలేదు. రాజు ఆమెకి ఏం చెప్పి తీసుకొచ్చాడో కాని ఆమె తన అన్ని చీరలూ, నగా నట్రా అన్నిటితో నూ వచ్చింది.

క్రమంగా రవణకి ఏడో నెలకూడా వచ్చిపోతోంది. కొంచెం భారంగా తిరుగుతోంది. సత్యవతి ఈ రెండు నెల్లోనూ రవణకి కావల్సిన పనులేవో ముభావంగా చేసి పెట్టడం తప్ప ఎప్పుడూ చనువుగా మాట్లాడలేదు. అలాగని విరోధమూ లేదు. రవణమాత్రం అంతులేకుండా ఆలోచించేది ఆమెనుగురించే. ఒకనాడు రాజు పెద్ద పెద్ద కేకలు వేస్తున్నాడు. 'నెలకింద టే గాదండీ నాగొలుసు అమ్మేశాచి. అప్పుడే అయిపోయాయా? ఆచీర మంచి పట్టుచీరండీ, మనసుపడి కొనుక్కున్నది. నగలేం లేవుకాని ఉంటే ఈచీర ఇచ్చే

దాన్నీ.' అంటోంది సత్యవతి.

అప్పులకీ, నిత్యఖర్చులకీ ఆమె నగలు అయిపోయాయన్నమాట - 'అది రవణకి ఇప్పుడే తెల్సింది. రవణ చూస్తూండగానే రాజు ప్రవర్తన మారిపోయింది. సత్యవతిని క్రూరంగా చూస్తున్నాడు. ఉద్యోగం కూడా లేని మూలాన ఆమె నగలూ చీరలూ లాక్కుని కర్పుపెట్టేశాడు. సత్యవతి ఒక్కనాడూ రవణతో ఫిర్యాదు చెయ్య లేదు. రవణ ఏమీ చెయ్యలేదనే ఊరు కుందో, లేక ఆమె ఇవన్నీ చేయిస్తోందనే పూరుకుందో, లేక ఫిర్యాదు చెయ్యడం పాతివ్రత్యం కాదనుకుందో!

ఒకనాడు రాజు సత్యవతిమీద చెయ్యి చేసుకోబోతుండగా రవణ వెళ్లింది. భయ పడిన వాడిలా దూర దూరంగా పోయాడు రాజు. రవణ ఏం మాట్లాడకుండా తన గదిలోకిపోయి మంచంమీద కూలబడింది.

ఇటువంటి దృశ్యాలు చూడలేక ఆఖరికి ఒకనాడు అడిగింది,' ఎందుకు రాజూ ఆ పిల్లని అలా బాధపెడతావు పాపం'! అని.

'నీకోసమే' అన్నాడు.

'ఆపాపం నాకక్కర్లేదు' అందిచురుగ్గా.

తర్వాత నెమ్మదిమీద తెల్సింది దానిలో అంతరార్థం - తమ పెళ్ళిఖాయం చేసు కునేందుకు, సత్యవతిచేతే విడాకులకు అర్జీ పెట్టించే పరిస్థితుల్లో ఆమెని పెట్టాలని ప్రయత్నంట అది! తమ పెళ్ళి ఎవరి దృష్టి లోనూ పెళ్ళికాదనే బెదురు రాజాకే ఉందనీ, ఎలాగైనా కోర్టుద్వారా ఆమెతో విడిపోయి రవణనే భార్య అందామని అతని తాపత్రయం అనీ, రవణ నెమ్మదిగా గ్రహించింది. రవణకి దుఃఖంభయం ఒక్కసారే కల్గేయి. ఇతని పెట్టిగాని, ఇంతట్లో ఆ అమ్మాయి, కాపరం వదులుకుంటుందా? ఆడవాళ్ళ మనసులు తెలుసుగదా - తనూ ఆడదే - పైగా ఆ అమ్మాయి అన్నలూ తండ్రీ ఏమన్నా చెయ్యాలేమో కాని, అదీ అనుమానం.

మరోనాడు సత్యవతిని రాజు కొడు తున్నాడు. రవణ అక్కడికి వెళ్లగానే అత నక్కడినుంచి వెళ్ళిపోయాడు. రవణ మనస్సు కుదిపినట్లయిపోయింది.

ఉండబట్టలేక 'మీ పుట్టింటికి వెళ్లి పోతావా?' అని అడిగింది.

'నేవెళ్లను' అంది సత్యవతి.

'ఈబాధలన్నీ నికింకా చాల్లేదా? వెళ్లు. నామాటవిను - నీకాపరం వొదులుకోమం టున్నా ననుకోకు - దీనికి నేనెంతమాత్రం కారణం కాదు. పుట్టెడు ఆపద ముందు పెట్టుకు చెప్తున్నాను. నువ్వంటే నాకేం అక్కు లేదు. కాని నేనీ ఘోరం చూస్తే కుండా వున్నాను. నాదగ్గిర కొంచెం డబ్బుంది. మీ అన్నకి టెలిగ్రాం ఇచ్చి ఇవేళే బయలుదేరు.' ఈ మాటలు గబగబా అనేసి వగుర్చుకుంటూ అక్కడవున్న కుర్చీలో చదికిలబడింది రవణ. సత్యవతి రవణలోని ఈ ఆకస్మిక ఆవేశానికి వింత పడి తెల్లపోయి నుంచుంది. ఆమె తనతో ఇన్నిమాటలు మాట్లాడ్డం ఇదే ప్రథమం! సాయంత్రం రాజు ఎక్కడికో పోగా చూసి తన గుడ్డలు నాలుగూ సర్దుకుని రవణ ఇచ్చిన డబ్బు తీసుకుంది సత్యవతి-మరొక్క రి వెలా వడతావు. నీకు తెలీదే. నడు నేనూ వస్తానంటో కూడా బయలు దేరింది రవణ. 'మూలాలివి వద్ద'న్నా వినిపించుకోలేదు.

రైలు బైలుదేరేముందు రవణ చెప్పిన ముక్కలివి. 'టెలిగ్రాం ఇచ్చా మీ అన్నకి స్టేషన్కి రమ్మని. భయంలేదు. కాని మళ్లీ

(54 వ పేజీ చూడండి)

★ రాగముక్త ★

(19–వ పేజీ తరువాయి)

బతికి బయటపడతానో లేదో – చెప్తున్నాను. ఈ అన్యాయానికి నేనేం కారణం కాదు. నన్ను నమ్ముతావుకదూ? నన్ను క్షమించవు కదూ'

సత్యవతికి ఇదేమీ బోధపడలేదుకాని – కళ్ళంట నీళ్ళు తిరిగేయి. రెండు నెలలు పైగా మాట్లాడుకోకుండా ఒక యింట్లో గడిపిన అనుబంధానికే ఆమె మనసు అదోలా అయింది.

'పసుపు కొమ్ము ఉందే! పుస్తెకూడా అమ్మేశారా?' అంది రవణ.

సత్యవతి సమాధానం చెప్పలేదు. రైలు కదిలింది. రవణ తన మెళ్ళో బంగారు మంగళసూత్రం తడివి చూసుకుంది. ఆమె మెళ్లో పసుపుకొమ్ముకంటె నా మెడలో బంగారు తాళి ధర్మసమ్మతమైనదా? నిజమైన ప్రేమబంధాన్ని నిరూపించేదేనా! ఇది?' అనుకుంది.

రాజు అడిగాడు. సత్యవతి పుట్టింటికి పోయిందని చెప్పింది రవణ. రాజు విచారించలేదు త్వరలో నే తనమీద విడాకులకు దావా పడుతుందని ఆశతో వున్నాడుకూడా.

మద్రాసు ఆస్పత్రిలోనే పురుడు పోయించుకోవాలని రవణ తండ్రిదగ్గరికి వెళ్లనంది. నెలలు నిండేక తండ్రీ అక్కా వచ్చి ఇక్కడే వుండిచేతనైన ధనసహాయం చేసొచ్చారు–రవణ ఒక మగపిల్లవాణ్ణి కన్నది – రాజూ రవణా పొంగిపోయారు.

నాల్గు నెలలు పోయేసరికి రవణ మామూలు మనిషి అయింది. అదృష్టం కొద్దీ ఇద్దరికీ మంచి కంపెనీల్లో స్థిరమైన ఉద్యోగాలు దొరికాయి. పిల్లవాడి అదృష్టం అనుకున్నారు అంతా–

"బతుకుతానా అని ఎంతభయపడ్డా నను కున్నావురాజూ" అనేదిరవణ.

ఆదాయంకూడా బాగానే వుందిప్పుడు. నారాయణ తిరుచునస్తోండేవాడు. అతన్ని చూస్తే చాలు వెంకటేశ్వర్లు జ్ఞాపకానికి వచ్చి ఒకరోజల్లా అస్వస్థతులతో బాధపడేది రవణ–రాజుతో తన వివాహం తనకేదో స్థిరత్వం కల్పించిందన్న భావం ఆమెకి మిన్నగాతోస్తోంది, సత్యవతినిగురించి తల్చుకుంటే. కొత్తలో తమ ప్రేమ, తా మనుభవించిన కష్టాలు, వీటితోపాటు వెంకటేశ్వర్లు–వీటన్నిటితోనూ ఆమె మనసులోనే కలతపడేది. —నిరాశ ఆమెలో మూర్తీభవించింది. రాజంటే నిరాదరణలేదుగాని— బిడ్డమీదే ఆమె ప్రేమంతా కేంద్రీకృతమైపోయిందిప్పుడు. జీవితమే ఇంతేనేమో! బతుకంతా "రొటీన్"లో పడిపోడానికి— మామూలు పెళ్ళి; ప్రేమవివాహం అనే భేదం లేదేమో! ఉద్యోగం, పిల్లవాణ్ణి ముద్దాడ్డం వీటిలోనే ఆమెకాలం గడిచిపోతోంది. ఇంకా తీరికమిగిలితే ఆలోచన. పగలంతా ఆఫీసులో పనిచేసివచ్చి బాబీ నిద్రపోతున్నా సరే. 'కళ్ళుకాయలు కాసి పోయాయినాన్నా'— అంటూ లేపేసి ముద్దులాడేది.

రవణకి ఒకే ఒక తెగనిఆలోచన. అది తన స్థానం ఏమిటని. అక్క అన్నమాట మరపురావటంలేదు. అసలు తనింత సుఖంగా ఉన్నా ఏదో అరుదుగా నేవుంది, దిగులుగా. ఈ పరిస్థితికి విరుగుడేమిటో తోచడంలేదు. కాని ఈ అరుదు తను శాశ్వతంగా భరించలేదు. తన నరాలు ఈ బెదురు సహించలేవు. ఎప్పుడో తను కుప్పలా కూలబడిపోతుంది. ఇనుకనే పెద్దపులి ఉన్నదన్నప్పుడు బతుకంతా ఎలా శాంతిగా గడపటం? రాజు తనంటే ఎంతో ప్రేమగా ఉన్నా తనకి కుదురులేదు. ఏంచేస్తే శాంతి లభిస్తుంది? అసలీ అశాంతికి ఎవరుకారణం? వెంకటేశ్వర్లుతో తనకివిడిపోయినప్పుడు— అతనిదేతప్పు, అతనే కారణం దానికంతకీ అని సులభంగానే నిర్ధారించి శాంతి కూర్చుకుంది. కాని ఇప్పుడు ఈ ఆవేదన తనకి నిద్రలేకుండా చేస్తోంది. తనలో ఈ తుఫాను రాజు గ్రహించకపోలేదు. కాని ఇది చర్చించే విషయంకాదు.

5

ఎనిమిదోనెల వచ్చింది పిల్లవాడికి. రవణకి పిల్లవాడు, ఉద్యోగం, ఆలోచనతప్ప వేరే కాలక్షేపంలేదు. బరువై తన మనసు కలచివేసే ఆలోచనలనుంచి తప్పుకుందామని చూస్తుంది. కాని ఆ క్షణానికి సత్యవతో, అక్కమాటలో, వెంకటేశ్వర్లో జ్ఞాపకానికి వచ్చి కలతపడేది. ఒకనాడు పిల్లవాడికి జ్వరంవచ్చింది. రవణ ఆరోజు ఆఫీసుకు పోలేదు. మంచంవద్దనే కనిపెట్టుకూర్చుంది. మూసినకన్ను తెరవకుండా పడివున్నాడు బాబీ. రాజునిమాత్రం తనే బలవంతం చేసి ఆఫీసుకిపంపింది. అలా జ్వరంతో ఉన్న బాబీనిచూస్తే ఎన్నో ఆలోచనలువచ్చాయి. పెద్దవాడైతే తనని గురించి ఏమనుకుంటాడు? అసలు బాబీ పుట్టకపోతే తన బతుకెలావుండేది? బాబీ లేకపోతే తనకి ఆనందకిరణమే లేదేమో! తన సర్వస్వమూవీడే! కాని కడుపున పడగానే వాణ్ణి ఎంతగా అసహ్యించుకుంది! ఇప్పుడనుకుంటోంది. తను కొంతయినా ఉల్లాసంగా ఉండగల్గుతోందంటే వాడి బోసినవ్వే కారణం అని—తనకి అండగా నిలబడతాడు, అనుకుంటూ ప్రేమకొద్దీ ముద్దుపెట్టుకుంది. కన్ను తెరవకుండానే బోసిగా నవ్వేడు.

మర్నాడుకూడా జ్వరం తగ్గలేదు. డాక్టరుమందిస్తూనే వున్నాడు. రాజుకూడా ఆఫీసునిమాని బాబీదగ్గర కూర్చున్నాడు. ఆ ఆందోళనలో భార్యాభర్త లిరువురిలోనూ ఏదో ఆ వ్యక్తసామ్యం రూపించింది.

"నాకేమిటో భయంగా వుందిరాజూ" అంది రవణం.

రాజు ఊరడించాడు. రాత్రి పన్నెండయ్యేసరికి రవణకి కొద్దిగా కునుకుపట్టింది. రాజుకి మెలకువవచ్చి చూస్తేరవణపక్కలో ఉన్న పిల్లవాడికివొళ్ళు చల్లబడిపోయిఉంది. దుఃఖం పెల్లుబికివచ్చింది రాజుకి. పాపం రవణ ఆ పిల్లవాణ్ణి పక్కలో వేసుకుని ఎలా నిద్రపోతోందో, అమాయకంగా! ఈ సంగతి తెలిసి ఎలాభరించగలదు? "రవణా" అని ఒక్క కేకవేసి డాక్టరుకోసం పరుగెత్తాడు. తిరిగివచ్చేసరికి రవణకి తెలివిలేదు. పిల్లవాడు చనిపోయి చాలాసేపైందని చెప్పి, మూర్ఛపోయిన తల్లిసంగతి చూడాలన్నాడు డాక్టరు— ఆ తర్వాత రవణ మూడురోజులు కంటికీ మంటికీ ఏకధారగా ఏడ్చింది. అన్నం ముట్టలేదు. ఆమెకి మతి చలించిపోతుందేమో అని కూడా రాజు భయపడ్డాడు. కాని అతని అదృష్టవశాత్తు అలాంటిదేమీ జరగలేదు. రవణతండ్రీ అక్కాబావావచ్చారు. వాళ్ళవూరు తీసికెడతామన్నారు. రవణ ఇష్టపడలేదు. కాని బలవంతంచేసి—స్థలంమారిస్తే దుఃఖం మరపుకి వస్తుందని తీసికెళ్ళారు.

నెలగడిచింది. రాజు ఎన్ని ఉత్తరాలు రాసినా జవాబు రాసేదకాదు రవణ. కాని హఠాత్తుగా ఒకనాడు ఇంటికివచ్చిన రవణని చూసి ఆశ్చర్యపోయాడురాజు. సరాసరి బాబీ మంచం దగ్గరకి వెళ్లి వలవలా

కాళరాత్రి

వెళ్ళిపోతానూ! (అంతా నిర్ఘాంతపోతారు. రాజా మెల్లెక్కుతూ—) హత్య చేసినవాడెవడా అన్న విషయంలో అణుమాత్రం సందేహం వుండదుగాని – హంతకుడు పట్టుబడని హత్యాగాథ ఇదొక్కటే ధరణిలో! హాయిగా నిద్రపోయి మీరుకూడా మరిన్ని హత్యలు చేయండి కలల్లో!

[పడక గదిలోకి వెళ్లిపోతాడు. అంతా ఆశ్చర్య విభ్రాంతులై ఒకరి ముఖా లొకరు చూచుకుంటూంటారు.]

—: తెర :—

(ఇంకా వుంది.)

ఏడ్చింది. ఈమె రావడమూ ఒకందుకు మంచిదే అనుకున్నాడురాజు. లేకపోతే కొడుకుపోయిన ఈ దుఃఖంలో తర్వాత ప్రేమపాత్రురాలైన తను దగ్గరలేకపోతే ఇంకా బాధగావుంటుంది. రెండునెలలు గడిచినా రవణ స్వస్థపడలేదు. ఆమె ఇక వెనుకటి రవణకాదు. ఉత్సాహానందాలు వెల్లివిరిసే ఆమె వదనం సంతతశోకావృతమై ఉంటోంది. తత్ఫలితంగా లావణ్యం అంతా వాడిపోయింది—రాజు దిగులుచెంది ఖిన్నుడైపోయాడు.

ఆరునెలలు కడిస్తే కాని రవణ దారిలో పడలేదు. మళ్ళీ ఉద్యోగానికి ప్రయత్నించడం మొదలుపెట్టింది—ప్రతిదానికీ అప్లై చేసేది. బొంబాయిలో ఎవరో స్నేహితురాలుంటే ఆమెచెప్పిన ఏవో కొన్నిటికి దరఖాస్తుచేసింది—రవణ ముభావంగా వుంటోవచ్చింది. రాజు దీన్నిగురించి అట్టే ఆలోచించలేదు. కాని అతను మాట్లాడ్డానికి ప్రయత్నిస్తేచాలు, ఆమె కళ్ళంటనీళ్లు పెట్టుకునేది. అతను కరిగిపోయి దగ్గరతీసేవాడు.

"సత్యవతి ఏమైందో రాజూ" అని ఒకనాడడిగింది. ఈ వింతప్రశ్నకి రాజు ఆశ్చర్యపడ్డాడు.

"ఎంత చాకిరీచేసింది! పాపం దాని డబ్బుతో నా బాబీకి టానిక్కుకూడా కొనుక్కున్నా" అంటో వలవలా ఏడ్చింది." నీకేం మతిపోయిందా" అని రాజుగద్దించాడు.

ఒకనాడు సత్యవతి దగ్గర్నుంచి రవణకి ఒక ఉత్తరం వచ్చింది.

"అక్కా;

మీరుచూపిన దయ నేనెన్నడూ మరవలేను. మీ సంగతులేమీ తెలియలేదు. నా బతుకిక్కడమాత్రం చాలా దుర్భరంగా వుంది. నా కిక్కడ ఏదో సుఖంగా వుంటుందనుకున్నారు మీరు, మీకు తెలియక. మా వాళ్ళు మొదట ఆయనమీద విడాకులకు దావావేద్దామన్నారు. నేను నా ప్రాణం పోయినా ఒప్పుకోనన్నాను. కాని భార్య ఉండగా మళ్ళీపెళ్లి చేసుకుంటే, నేరంటగదూ అందుకు కేసు మీ యిద్దరిమీదా పెడతారట—దీన్ని నేను ప్రతిఘటిస్తున్నాను. కాని భర్త ఆదరంలేని ఆడదానిమాట ఏంచెల్లుతుంది? చెల్లదని తోస్తుంది. ఈ గొడవలేమిటో నాకేం తెలియటం లేదు. నాకేమో భయంగావుంది. ఎందుకేనా మంచిదని మీకు రాస్తున్నాను.

మీ
సత్యవతి.

రాజుకి ఈ ఉత్తరంచూపి 'ఏమంటారు' అంది.

"ఏడిశారు." అన్నాడు రాజు. రవణ మాట్లాడలేదు. కాని ఆమె దాన్నిగురించి ఆలోచించడంమానిందనడానికి ఆధారాలు లేవు. ఈ ఉత్తరాన్నే ఆమె ఒకనాడు నారాయణకికూడా చూపి 'ఏమిటి మీ అభిప్రాయం' అంది. అతను ఏడిశారని కూడా అనలేదు.

'అంటే నన్నేదో మోసం చేశారనడం కాదు సుమండీ ఇది. ఇందులో ఎవరు చేసిందీ ఏంలేదు. నేనే ఆత్మవంచన చేసుకున్నానని నా అభిప్రాయం. అవునా కాదా చెప్పండి?' అని సాభిప్రాయంగా చూసింది.

బాబీ పోయాక మళ్ళీ రవణలో ఈ 'స్పిరిట్' ఇంతవరకూ చూళ్లేదు. రవణ మళ్లీ పూర్వపు రవణ అయింది—తెలుస్తోనే వుంది. ఆమెలో నైరాశ్యం ఏమూలా లేదు. ఏదో కర్తవ్యనిశ్చయం చేసుకున్నదానిలా వుంది.

'మీ రివేవీ లెఖ్ఖచెయ్యకండి' అన్నాడు నారాయణ, ఏదో చెప్పాలి కనక.

వారం గడిచాక 'నేనొకసారి మా నాన్నదగ్గరికి పోయివస్తా' నంది రవణ. రాజు సరే అన్నాడు—కాని వెళ్లి వారం గడచినా రవణ ఉత్తరం రాయలేదు. రాజు నిష్ఠూరంగా రాసినమీదట రవణదగ్గర్నుంచి ఒక పెద్ద ఉత్తరం వచ్చింది.

'రాజూ,

నేనెంత భరించలేని మనోవ్యథతో ఈ ఉత్తరం రాస్తున్నానో నువ్వు గ్రహించలేవు రాజూ. బాబీ చావు నా గుండెను కలచివేసింది. బిడ్డల మరణానికి అందరూ విచారిస్తారు. కాని నా సంగతి వేరు. నా ఆశలన్నీ వాడిమీదే పెట్టుకున్నాను. కడుపున పడగానే వాడెంతగా వద్దనుకున్నానో భూమ్మీద పడ్డాక అంతగా వాడిమీద ఆధారపడి బతికాను. కాని వన్నే మోసం చేసిపోయాడు: మన పెళ్ళినిగురించీ, ఈ వ్యవస్థలో నాస్థానంగురించీ, నా ఆవేదనలు మొదటినుంచీ నాకుండనే ఉన్నాయి. ఇన్నాళ్లు బాబీని చూసి అవి కొంత మరవగలిగాను. సత్యవతి ఉత్తరం—నా స్థానం ఏదో విడమర్చి చెప్పింది—ఆమె హృదయవిదారకస్థితి చూశాక, విన్నాక—నాలో రేగిన అశాంతి అణచుకోలేను. నేనూ నువ్వూ ఇక కలుసుకోం. నాకు బొంబాయిలో ఉద్యోగం దొరికింది. నన్ను మరచిపో. నా మనసు మారిపోయింది. అనుభవాలు నన్ను మార్చేశాయి. నన్ను ఏమన్నా అనుకో నువ్వు. నేను స్వార్థపరురాలనైపోయాను. జీవితం అనేది జీవించడానికి కాని నావలె ఏడుస్తూకూచోడానికి కాదని నాకు తెలిసింది. ఇక ఏడుస్తూ కూచోదల్చలేదు.

"ఏయ్ ప్యూన్! బయట ఎవరూ తలుపుతట్టుతున్నారు. నే నింట్లోలేనని వెళ్లి చెప్పరాదూ?"

"చెప్పానండీ. వినిపించుకోటంలేదు"

"మర్యాదగా విని పోతాడా? లేక నేనే వచ్చి చెప్పాలా! అడిగి కనుక్కో:"

—గోపిశ్రీ

ఈ జీవితం ఒక ప్రవాహంలాంటిది. అలాగే మనం కూడా ఆశాభావంతో సాగిపోవల్సిందే. ఈ నా ప్రయత్నంలో నీకు దూరం అయిపోవాలి. కాని బాబీ చావుని భరించకలిగిన ఈ కఠిన హృదయానికి—ఇదేమంత కష్టంకాదు.

కాని నన్నెంత ప్రేమించావు రాజూ! ఈ ఆలోచనే నన్ను వెనక్కి లాగేది ఇన్నాళ్ళూ! కాని ఈ హృదయశల్యంతో జీవితకాలం అంతా బాధపడలేను. నువ్వూ నేనూ ఒకటయ్యామన్నదీ, నాకొక అండ దొరికిందనడం—ఒక అభాస మాత్రమే. నాలో అశాంతికి కారణం ఈ సంవత్సరం అంతా వెతికాను. సంఘం నిజమైన ప్రేమికుల్ని ఇలాగే బాధిస్తుంది అని సులభంగా వివరించుకో చూశాను—కాని బైటి ప్రపంచంలో లేదు ఆ కారణం. సత్యవతి దుర్భర జీవితానికి ఇంత నిష్కళంక ప్రేమ కారణమైతే—ఇది ధర్మమేనా అని తోచక పోలేదు.

ఈ అశాంత పరిస్థితులలో నేనొక బానిసననే భావం కలిగింది. మళ్ళీ ఒకసారి మానసికంగా స్వతంత్రననే భావంకోసం తపించాను. అది ఈవిధంగాతప్ప సాధ్యంకాదు. నా రెండేళ్ల వ్యథకి కారణం ఇలా ఊహించాను, అది పొరపాటు కూడా కాదు.

ఈ మనఃపీడనకి కారణం ఉంటే అది ఒకటే. అది నేను చేసుకున్నదే. పెళ్లి కాకుండానే గర్భవతిని కావడం. ప్రేమికుల భాషలో 'పెళ్లి' దానికో 'క్రైము' లేదని తెలుసు. అయినా ఈ తొందరపాటే నా హృదయశల్యం: అది మొదలు పరంపరగా మనం ఒకవిధంగా జీవించవలసి వచ్చింది. ఒక్కొక్కసారి అనుకుంటాను. సత్యవతి ఉందని తెలిశాక; ఆమెను ఎన్నైనా ఏదో పరిష్కరించి మరో మార్గం కలిస్తే ఎంత

★ రాగముక్త ★

నా శుభంలేదని! కాని అప్పుడామె ఒక సమస్యగా నే తోచలేదు.

ఏమయినా మనం—ఏదో కారణంవల్ల—మళ్ళీ బయలుదేరిన చోటనే వున్నాం. చేతులు దులుపుకుని మళ్ళీ నేను రెక్కలు వచ్చిన పక్షిలా ఫీల్ అవుతున్నాను. నా జీవితం నువ్వనుకున్నంత నిష్కళంకం కాదు రాజా. నారాయణకి అంతా తెలుసు. నేను నీతో అబద్ధం ఆడేను. నేను వెంకటేశ్వర్లుని ప్రేమించాను ఒకప్పుడు—కాని ప్రస్తుతం నేనీ నిర్ణయానికి వచ్చినది పశ్చాత్తాపంకొద్దీ కాదు, సత్యవతికోసమూ కాదు. నిజానికి వాళ్ళనిగురించి ఆలోచనలే లేవు. ఇదంతా నా స్వార్థంకోసం. ఇప్పుడు నిన్నుగురించిగాని నేను ఆలోచించటంలేదు. నా హృదయకల్లోలం నశించి; మళ్ళీ నా భవిష్యత్తుకి అధికారిణిని నేనే అయ్యాననే సంతోషంలో నాకు మిగతా వేం కన్పించడంలేదు. ఇలా మనం విడిపోవడం మనిద్దరికీ మంచిది. 'జీన్ క్రిస్టాఫ్' నవలంటే నీకిష్టం అనేవాడివి. దానితోనే నా జీవితం మేళవించుకున్నాను. జీవితం ఒక ప్రవాహంవంటిది. నడవగలిగినంత దూరం దాని ఒడ్డున నడవడమే మన పని. ఇందు నిరాశకి తావులేదు. నన్ను మర్చిపో రాజా.

రమణ.'

రాజు ఉత్తరం చదువుకుని ఏడ్చాడు. నారాయణకి కూడా చూపి కళ్ళనీళ్లు పెట్టుకున్నాడు—'తన వాగ్దానాలన్నీ మరిచిపోయింది' అనలేదు అతను.

'తన పాతజీవితం చెప్తే నా ప్రేమ నశిస్తుందనుకుంది కాబోలు. రెండేళ్ళు కాపురంచేశాను. జీవితమంటే ఆమాత్రం తెల్సుకోలేకపోయింది' అన్నాడు. నారాయణ మాట్లాడలేదు. 'నారాయణా నువ్వు అదృష్టవంతుడివోయ్. చక్కగా పెద్దవాళ్లు కట్టేసిన పిల్లని చేసుకున్నావు. కాని మాలాంటి జీవితాలుండవద్దూ మరి.' అన్నాడు రాజు.

ఇదే మాట వెనక రమణ ప్రేమని గురించి బాధపడే వెంకటేశ్వర్లూ అన్నాడు నారాయణతో.

కాని నారాయణకి వేళ తెల్సు, వెంకటేశ్వర్లూ అందరికంటె సుఖంగా వున్నాడని. రమణ కూడా ఇకముందు సుఖంగా వుంటుంది. ఇద్దర్ని ప్రేమించినా జీవిత సాగరంలో ఆమెకి అమృతభాండం దక్కలేదని విచారించ పనిలేదు. ఆమెలో కలిగిన ఆశావాదమే ఆమెకు సకలసౌఖ్యాలూ సమకూర్చగలదు. కాని రాజు మాటే ఇప్పుడెప్పుడే చెప్పలేదు. ★

★ పబ్లిసిటీ ★

(21-వ పేజీ తరువాయి)

'ఛాన్సు కొంపుందిలే రోజులు కలిసి రావాలన్నాడు. ఆ తర్వాత యిద్దరం వేరే వేరే పనులమీద ఎవరిదారిన వారు వెళ్లిపోయాం.

ఆ తర్వాత ఆ యిదారు రోజులకు కాబోలు నాకు టైఫాయిడ్ వచ్చింది. ఇరవైమూడు లంఘనాలు చేయించింది. రామారావు పనితొందరవల్ల కాబోలు రాలేదు. నా జ్వరం సంగతి తెలిస్తే వచ్చేవాడేగానీ, అతణ్ని గాబరా పెట్టడం యిష్టంలేక తెలియనివ్వలేదు. ఒకనాడు డాక్టర్ యిక రేపటినుండి ఆఫీస్ కి వెళ్లొచ్చన్నాడు.

ఆ సాయంత్రం రామారావు యింటికి వెళ్దామని బయలుదేరాను. అప్పటివరకు ప్రచండంగా ప్రకాశించిన సూర్యుడూ పడమట దిగజారిపోతున్నాడు. తల దించుకొని పోతున్న నేను ఒక్కసారి తలెత్తాను.

ఎదుట రామారావు కనపడ్డాడు. ఈసారి మోటార్ సైకిల్ మీద కాదు, నడిచి వస్తున్నాడు. అతని ముఖం దీనంగా కనపడుతోంది. ఇద్దరం ఆగాం. కారణం అడక్కుండా వుండలేకపోయాను.

'ఏం! అలా వున్నావ్'

'ఈ వేళటినుండి మన ఉద్యోగం నాస్తి' అన్నాడు బాధగా.

'ఏంచేత! ఈమధ్యనేగా ప్రమోషన్ వచ్చిందన్నావ్. అప్పుడే ఎలా తీసేశారు?'

'ఆ 'మోహన్ సోప్స్' వాళ్లున్నారు కదూ?'

'అవును'

'వాళ్లు బిజిలీఫోటో టెస్టిమోనియల్ తో ఓ బుష్ కోటు బట్ట తయారుచేయించారు. అంచేత వాళ్ళసబ్బు వాడుక ఎక్కువయింది. మా కంపెనీ పడుకొంది. నా ఉద్యోగం ఊడింది."

"మరి మీరుకూడ బిజిలీఫోటో, టెస్టిమోనియల్ తో నేకదూ, బట్ట తయారు చేయిస్తా ఆ బట్ట సేలవకమేంటి?" అన్నాను విషయం అర్థంకాక.

"నేను బుష్ కోట్ తొడుక్కున్న బిజిలీ ఫోటో కదూ పుచ్చుకున్నారు?"

"అవును"

"ఆ మోహన్ సోప్స్, పబ్లిసిటీ ఆఫీసరు ఆవిడగారికి మరో అయిదు వందలు హెచ్చు పేచేసి బుష్కోటూ తొడుక్కోకుండా మరేబట్టా కట్టుకోకుండా వున్న ఫోటో పుచ్చుకున్నాడు."

నేను షాక్ అయి "నిజంగానా ?" అని కేక వేశాను.

"ముమ్మాటికి నిజం" అన్నాడు.

అప్పటి కర్థమయింది నాకు, పబ్లిసిటీలో వుండే ఘోరమైన నగ్న సత్యం. ★

రైలులో ఒకరు: (ముష్టివానితో) ఏమయ్, రైలు వెళ్ళుతూన్నప్పుడు పాడుతున్నావ్, ఆగినప్పుడు మానేస్తున్నావేం?

ముష్టివాడు:- ఆగినప్పుడు పాడితే అపస్వరాలు వస్తాయండి.

శ్రీపాద సుబ్రహ్మణ్యం—వాల్తేరు.

కాంచన ద్వీపం
వెల 1-8-0
పోస్టుఖర్చులు ప్రత్యేకం.
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు.

శ్రీమదాంధ్ర
మహాభారతము
ఉద్యోగపర్వము
వెల రూ 1-0-0
ఆంధ్రగ్రంథమాల,
మద్రాసు 1.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty St, Madras.